నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

రసూల్‌పురా: విద్యుత్ సంబంధ మరమ్మతు పనుల కారణంగా పలు చోట్ల శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సికింద్రాబాద్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మురళీకృష్ణ తెలిపారు.

- మంగాపురం 11 కేవీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 1.30 గంటల వరకు రగధాం నగర్, క్రిష్ణమ్మ ఎన్‌క్లేవ్, నాగిరెడ్డి కాలనీ ప్రాంతాల్లో..
- మధ్యాహ్నం 1.30 నుంచి 2 గంటల వరకు రీట్రీట్ కాలనీ 11 కేవీ ఫీడర్ పరిధిలోని రీట్రీట్ కాలనీ, భవాని నగర్, వీబీఆర్ గార్డెన్స్ ప్రాంతాల్లో..
- బాలంరాయి 11 కేవీ ఫీడర్ పరిధిలోని బాలంరాయి. హ్యాపీ ఎన్‌క్లేవ్, పైగాకాలనీ, విమాననగర్, మార్గదర్శికాలనీ, లక్ష్మిగుంటి కాలని, పార్టీ క్వార్టర్స్ ప్రాంతాల్లో..
- మధ్యాహ్నం 2 నుంచి 2. 30 గంటల వరకు రాధసత్సంగ్ ఫీడర్ పరిధిలో రుక్మిణి ఎన్‌క్లేవ్, సంజీవరెడ్డి ఫంక్షన్ హాల్, గణేష్ ఎన్‌క్లేవ్, రాయల్ ఎన్‌క్లేవ్, లక్ష్మినగర్ ప్రాంతాల్లో..
- మధ్యాహ్నం 2.30 నుంచి 3 గంటల వరకు ఆర్‌కే. పురం ఫీడర్ పరిధిలో మిలిట్రి హస్పిటల్ ప్రాంతంలో భూపతిరావునగర్ ఫీడర్ పరిధిలో భూపతిరావునగర్, శక్తిగణేష్ నగర్, అల్వాల్ హిల్స్‌లో..
- గన్‌రాక్ ఫేజ్ 1, ట్రాన్స్‌పోర్ట్ రోడ్, రాఘవ కాలనీ, ఎస్‌బీఐ కాలనీ, బాలాజీ ఎన్‌క్లేవ్, వెంకటరమణ కాలనీ, టెక్స్‌బుక్ కాలనీ , కార్ఖాన పరిధిలో, మచ్చబొల్లారం, లాల్‌రెడ్డి ఎన్‌క్లేవ్, సెలెక్ట్ టాకిస్, రుక్మిణి ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి 3. 30 వరకు,
- ఎఫ్‌బీ నగర్, తిరుమల ఎన్‌క్లేవ్, మంజీరా కాలనీ, సాయిబాబా నగర్ ప్రాంతాల్లో సాయంత్రం 4. 30 నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు.

17 నుంచి ఇందిరా క్రికెట్ టోర్నమెంట్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో ఈ నెల 17న నుంచి ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించనున్నారు. శుక్రవారం టోర్నీకి సంబంధించిన పోస్టర్‌ను ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఆవిష్కరించారు. ఓయూతో పాటు నిజాం కాలేజీ, సికింద్రాబాద్ పీజీ, సైఫాబాద్ పీజీ కాలేజీలలో పోటీలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి , ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్లు వంశిరెడ్డి, వికాస్‌యాదవ్, ఉపాధ్యక్షులు వెంకట్ ముదిరాజ్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు..

సనత్‌నగర్: ఎర్రగడ్డ రైతుబజార్‌లో (కిలో.. రూపాయల్లో..)టమాటా.11, నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 23, బెండకాయ 50, పచ్చిమిర్చి 35, బజ్జీమిర్చి 18, క్యాప్సికమ్ 28, పచ్చకాకర 45, పందిరి బీర 45, క్యాబేజీ 8, క్యారెట్ 15, దొండ 45, గుండుబీన్స్ 45, గింజ చిక్కుడు 55, గోకరకాయ 35, కీర 15, దోసకాయ 21, బీట్‌రూట్ 13, ఉల్లిగడ్డ 24, ఆలుగడ్డ 20, చామగడ్డ 45, మొరంగడ్డ 28, కందగడ్డ 70, సొరకాయ 11, పొట్లకాయ 18, అరటికాయ 9, మునగకాయ 4–5, ముల్లంగి 5–6. ఈ ధరలు శనివారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

మూడు ఉద్యోగాలు సాధించిన ఓయూ విద్యార్థిని


అరుణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ విద్యార్థిని మద్దెల అరుణ మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. నాగర్ కర్నూల్ జిల్లా గడ్డంపల్లి గ్రామానికి చెందిన మద్దెల పులయ్య, బాలమ్మ దంపతుల కుమార్తె అరుణ. బీసీ గురుకుల టీచర్‌గా, గురుకుల డిగ్రీ కాలేజీ లెక్చరర్‌గా ఉద్యోగాలు సాధించారు. తాజాగా నాగర్ కర్నూల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఫిజిక్స్ లెక్చరర్‌గా ఉద్యోగం పత్రాన్ని అందుకున్నారు.

ఓయూలో బీఆర్‌ఎస్వీ నాయకుల ధర్నా



ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఇఫ్లూ రోడ్డులో ధర్నా చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ధర్నా చేపట్టి, ఓయూ పీఎస్‌లో సీఎం రేవంత్ రెడ్డి పై ఫిర్యాదు చేసినట్లు బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ట్రాఫిక్ జామ్ కావడంతో బీఆర్‌ఎస్వీ నాయకులను అరెస్ట్ చేసి లాలాగూడ పీఎస్‌కు తరలించారు. బీఆర్‌ఎస్వీ నేతలు కిరణ్‌గౌడ్, వెంకట్, దశరథ్, జంగయ్య, రమేష్‌గౌడ్, ప్రశాంత్ పాల్గొన్నారు.


హోలీ సందర్భంగా ప్రత్యేక అలంకరణలో శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి..


బీజేపీ నాయకుడు లింగంపల్లి నర్సింగరావు తదితరులు..




సీనియర్ నేత వెల్లాల రామ్మోహన్ తదితరులు..


ఓయూలో...




రంగులు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకురాలు మేకల కీర్తి హర్షకిరణ్


తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో..


సీతాఫల్‌మండిలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్ తదితరులు

రంగుల వాన..

ఉత్సాహంగా హోలీ సంబురాలు

సనత్‌నగర్: హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా రంగుల కేళీలో మునిగితేలారు. ఏ రోడ్డు చూసినా వర్ణశోభితమే. సనత్‌నగర్, సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాల పరిధిలో కాలనీ సంక్షేమ సంఘాలు, అపార్ట్‌మెంట్ల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో సామూహిక వేడుకలు జరిగాయి. ఒకవైపు సంగీత హోరు...మరోవైపు రంగుల జాతర...వెరసి ఆయా కాలనీలు, అపార్ట్‌మెంట్ల ప్రజలు జోష్‌ఫుల్‌గా సందడి చేసుకున్నారు. పలు చోట్ల నిర్వహించిన హోలీ వేడుకల్లో మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

బన్సీలాల్‌పేట్: చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రజలు హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్లు...బ్యాండ్ మేళాల మధ్య నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలను జరుపుకున్నారు. బన్సీలాల్‌పేట్, బోయిగూడ, చాచానెహ్రునగర్, బోలక్‌పూర్, ఐడిహెచ్ కాలనీ, గాంధీనగర్, దేవీనగర్, రాణిగంజ్, బండిమేట్, టకారబస్తీ, బండమైసమ్మనగర్ తదితర ప్రాంతాల్లో గురువారం రాత్రి కామదాహనం చేశారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వేడుకలు చేసుకున్నారు. పద్మారావునగర్ పార్కు వాకర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. బండిమేట్‌లో జరిగిన హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో విద్యార్థుల హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు రంగులు పూసుకుంటు నృత్యాలతో ఎంజాయ్ చేశారు. హోలీ సందర్భంగా ఎన్‌ఎస్‌యూఐ నాయకులు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.


పద్మారావునగర్ పార్కులో..


బండిమేట్‌లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్


తుకారాంగేట్‌లో బీఆర్‌ఎస్ నేతలు


ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద..


బీఆర్‌ఎస్ నాయకులు




సంబరాల్లో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్


తార్నాకలో మాజీ మేయర్ బండ కార్తీకచంద్రారెడ్డి


వైష్ణవీ సన్‌రైజ్ అపార్ట్‌మెంట్ వాసులు


హోళీ వేడుకల్లో పాల్గొన్న యువత

శ్రీ గురుచరిత్ర గ్రంథావిష్కరణ

సాక్షి, సిటీబ్యూరో: ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఈశ్వరగారి నరహరి శర్మ రచించిన 'శ్రీ గురుచరిత్ర' సంక్షిప్త గ్రంథాన్ని శుక్రవారం పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యానంద భారతి స్వామి పుష్పగిరి పీఠంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామి అనుగ్రహ భాషణం చేస్తూ.. దైవాన్ని ఏ రూపంలోనైనా ఏకాగ్రతతో పూజించాలని, తద్వారా సత్ఫలితాలు పొందవచ్చన్నారు. త్రిమూర్తి స్వరూపమైన శ్రీ దత్తాత్రేయ స్వామి వారి గురు చరిత్ర పారాయణం చేస్తే శుభం జరుగుతుందన్నారు. గ్రంథ రచయిత నరహరి శర్మ, పుష్పగిరి సంస్థానం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పానుగంటి చంద్రమౌళి, దత్త ఉపాసకులు నూకల ప్రభాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



ఓయూలో యువజనోత్సవాలు ప్రారంభం


క్రీడా కారులతో కరచాలన చేస్తున్న కృష్ణప్రసాద్


మాట్లాడుతున్న ఓయూ ఏసీపీ జగన్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్, డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ యువజనోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త కృష్ణప్రసాద్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోటీలను ఓయూ ఏసీపీ జగన్ ప్రారంభించారు.

పోలీసులను దూషిస్తూ.. పోస్టు పెట్టిన వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్: ఇ–చలాన్ జారీ చేసిందుకు ఓ ద్విచక్ర వాహనదారుడు ట్రాఫిక్ పోలీసులపై అసభ్య పదజాలంతో దూషిస్తూ పెట్టిన పోస్ట్ పోలీసు విధులకు ఆటంకం కలిగించేదిగా ఉందంటూ ఇ–చలాన్ ఆఫీసు ఇన్‌స్పెక్టర్ ఎం.ప్రవీణ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. వివరాలు.. రామంతాపూర్ సత్యానగర్ కాలనీలో నివసించే ఎర్ర నర్సింహులు ఇటీవల తన బైక్ టీఎస్ 11 ఈఈ 5789ను బాలంరాయి జంక్షన్‌లో అక్రమంగా పార్కింగ్ చేశాడు. ట్రాఫిక్ పోలీసులు అక్రమ పార్కింగ్‌లో ఉన్న బైక్ ఫొటో తీసి ఎర్ర నర్సింహులుకు ఇ–చలాన్ జారీ చేశారు. అయితే ఈ నెల 5వ తేదీన ఎర్ర నర్సింహులు 'రిపోర్ట్ అజ్ యాప్'లో తనకు జారీ చేసిన ఇ–చలాన్‌పై స్పందిస్తూ ఆ రోజు తాను అక్కడ బైక్ పార్కింగ్ చేయలేదని అసభ్య పదజాలంతో దుర్భాషలాడుతూ పోస్ట్ చేశాడు. పోలీసు విధులకు ఆటంకం కలిగించే విధంగా ఉన్నాయని, చర్యలు తీసుకోవాలంటూ ట్రాఫిక్ ఇ–చలాన్ ఆఫీసు ఇన్‌స్పెక్టర్ ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్‌ఎస్వీ నాయకులపై కేసులు నమోదు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో బీఆర్‌ఎస్వీ నాయకుల పై కేసులు నమోదు చేసిన్నట్లు సీఐ రాజేందర్ శుక్రవారం తెలిపారు. బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ రావు, విద్యార్థి నేతలు డా.కందుల మధు, రవికిరణ్, యాదగిరితో పాటు మరో ఆరుగురి పై కేసులు నమోదు చేశామన్నారు. ఈ నెల 13న సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచే విధంగా నిరసన కార్యక్రమం చేపట్టిన బీఆర్‌ఎస్ నాయకుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కోటూరి మానవత రాయ్, ఇతర నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

యువతిపై లైంగిక దాడి

అమీర్‌పేట: పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డ యువకుడిపై ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన మేరకు.. వరంగల్ చెందిన ఓ యువతి అమీర్‌పేట మహిళా హాస్టల్‌లో ఉంటూ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తోంది. 2002లో కుమ్మరి బస్తీలో నివాసముండే దాసరి దిలీప్ (26) పరిచయం అయ్యాడు. యువతిని ప్రేమిస్తున్నానని నమ్మించాడు. పెళ్లి చేసుకుంటానని చెప్పి పలుసార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. పెళ్లి ప్రస్తావన తీసుకురావడంతో తప్పించుకుతిరుగుతున్నాడు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

వర్క్‌ఫ్రం హోం పేరుతో మోసం

వెంగళరావునగర్: ఉద్యోగం పేరుతో మహిళను మోసం చేసిన ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం జవహర్‌నగర్ నివాసి మల్లేశ్వరికి రెండేళ్ల క్రితం వర్క్ ఫ్రం హోమ్ పేరుతో వాట్సాప్ మెసేజ్ వచ్చింది. లింక్ ఓపెన్ చేయగా రూ.200 చెల్లించాలని చెప్పడంతో ఆమె పంపింది. తమ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే రెట్టింపు ఆదాయం వస్తుందని చెప్పడంతో ఇప్పటి వరకు రూ.97 వేల వరకు ఉత్పత్తులను కొనుగోలు చేసింది. అయినా ఆమె నగదు తిరిగి రాకపోవడంతో మధురానగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో గోటి తలంబ్రాల కార్యక్రమం


గోటి తలంబ్రాల కార్యక్రమంలో గోటితో వడ్లను వలుస్తున్న భక్తులు..

సనత్‌నగర్: భద్రాద్రి రామయ్య కల్యాణానికి వడ్లను గోటితో ఒలిచిన తలంబ్రాలను సమర్పించే క్రమంలో మోడల్‌కాలనీ సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం సాయంత్రం గోటి తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. సనాతన ధర్మ బాల సంస్కరణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అని తేడా లేకుండా తరలివచ్చి వడ్లను ఒలిచేందుకు ఆసక్తి కనబరిచారు. భద్రాచలం సీతారాముల ఆలయం నుంచి వచ్చిన ఒడ్లను తారకనామం జపం చేస్తూ భక్తులు ఒలిచారు.

వీటిని శ్రీరామనవమి రోజున జరిగే సీతారాముల కళ్యాణోత్సవంలో తలంబ్రాలుగా ఉపయోగించనున్నారు. సనాతన ధర్మ బాల సంస్కరణ సమితి ప్రతినిధి బుచ్చిబాబు ఆధ్వర్యంలో గోటి తలంబ్రాల కార్యక్రమ ఏర్పాట్లు చేశారు.

యువతి అదృశ్యం


మక్కల స్వప్న

బన్సీలాల్‌పేట్: ఇంటి నుంచి ఉద్యోగానికి వెళ్లిన ఓ యువతి అదృశ్యమైంది. ఈ సంఘటన గాంధీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర రాజు తెలిపిన మేరకు.. బన్సీలాల్‌పేట్ డివిజన్ చాచా నెహ్రునగర్ ప్రాంతానికి చెందిన మక్కల స్వప్న(20) హిమాయత్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆఫీసులో హౌస్‌కీపింగ్‌గా పనిచేస్తోంది. స్వప్నా ఈ నెల 13న ఇంటి నుంచి వెళ్లింది. సాయంత్రం వరకు కూడా తిరిగి రాలేదు. కుటుంబీకులు ఆఫీసు, బంధువులు, స్నేహితుల ఇండ్ల వద్ద వాకబు చేసినా ఫలితంగా లేదు. దీంతో తల్లి మక్కల సత్యమ్మ గాంధీనగర్ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు.

వ్యక్తి అదృశ్యం


సాయికుమార్

బన్సీలాల్‌పేట్: క్యాటరింగ్ పని కోసం వెళ్లిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన గాంధీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ డి. రాజు తెలిపిన మేరకు.. బన్సీలాల్‌పేట్ డివిజన్ జయనగర్ కాలనీకి చెందిన మక్కల సాయికుమార్(53) క్యాటరింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఫిబ్రవరి 28న ఇంటిని వెళ్లాడు. వెళ్లిన తర్వాత ఇంటి సమీపంలోని పొరుగువారికి కాల్ చేసి భార్యకు సమాచారం ఇచ్చాడు. వారం దాటినా ఇంటికి రాలేదు. దీంతో కుమారుడు శ్రవణ్‌కుమార్ గాంధీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గాంధీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.